www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 13 నవంబర్ 2025

5

తూర్పుగోదావరి

అంగన్‌వాడీ కేంద్రాల అనుసంధానం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం సిటీ

విద్యార్థుల్లో పునాది అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక కోటగుమ్మం వద్ద గల డిఐ కార్యాలయంలో అంగన్వాడీ సిడిపోపిలు, సూపర్వైజర్లతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలతో అంగన్వాడీ కేంద్రాలను అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఈ సమీక్షను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అర్బన్ పరిధిలో 165 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 37 చోట్ల పాఠశాలలకు అనుసంధానం చేసేందుకు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించినట్లు డిఐ తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి యు.పద్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్లు బి.వరలక్ష్మి. ఆర్.బేబీ రాణి, వి.నాగమణి, కె.మహాలక్ష్మి పాల్గొన్నారు.

అటకెక్కిన ఆధునీకరణ

- ఉమ్మడి జిల్లాలో 1,390 చెరువులు
- చెరువులపై 1.03 లక్షల ఆయకట్టు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చెరువుల ఆధునీకరణ అటకెక్కింది. తాజాగా వర్షాలు పుష్కలంగా కురిసినప్పటికీ నీటి నిల్వలు అందని ద్రాక్షలా మారాయి. కొన్ని దశాబ్దాలుగా పూడికతీత, ఆధునీకరణ వంటివి చేపట్టకపోవడంతో సామర్థ్యం క్రమ క్రమంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో చెరువులపై ఆధారపడి సాగు చేస్తున్న ఉమ్మడి జిల్లాలోని ఆయకట్టు రైతులకు ఏటా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల గణాంకాల ప్రకారం 1,390 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులకు 13,133 మిలియన్ క్యూబెక్ ఫీట్‌ల నీటి నిల్వ సామర్థ్యం ఉండాలి. ఈ చెరువుల కింద 1,03,554 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. జిల్లాలోని పలు గ్రామాల్లో చెరువులే ఆదరవు. పంటల సాగుతో పాటు తాగునీరు తదితర అవసరాలకు చెరువులు ఉపయోగపడుతున్నాయి. గ్రామాల్లో వేలాది ఎకరాలు చెరువులపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. సాదారణంగా చెరువుల్లోకి వివిధ ప్రాజెక్టులు, కాలువల నుంచి సాగునీరు నింపుతారు. ఈ పర్యాయం ఆ అవసరం లేకుండా వర్షాలతోనే చెరువులు నిండినట్లు రైతులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా చెరువుల పూడికతీత లేకపోవటం, కొన్ని చోట్ల చెరువుల్లో కొంత భాగం ఆక్రమణకు గురవటంతో నీటి నిల్వ సామర్థ్యం 60 శాతానికి మించటంలేదు.

మెట్ట ప్రాంతంలో చెరువులే కీలకం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి ఆయకట్టు మినహా మిగిలిన మెట్ట ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చడంలో చెరువులు కీలక భూమిక పోషిస్తున్నాయి. భూగర్భజలాల, పశువుల నీటి అవసరాలు, గ్రామీణ జీవన విధానం వంటి అనేక రంగాలకు చెరువులు ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. కాలక్రమేణా చెరువులు సిల్టుతో నిండిపోవడం, అడ్డంకులు ఏర్పడటం, పక్క భూముల ఆక్రమణలు వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించి చెరువుల ఆధునికీకరణ అవసరం ఏర్పడింది. చెరువుల శుద్ధి, సిల్ట్ తొలగింపు, చెరువుల్లో పేరుకుపోయిన మట్టి, ఇసుక, చెత్త తొలగింపు పనులు చేపట్టాల్సి ఉంది. చెరువుల రక్షణకు చెరువు గట్లలను బలపరిచడం, కాంక్రీట్ గట్లు లేదా రాతి గట్లు నిర్మించడం, చెరువు చుట్టూ చెట్లు నాటడం, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు చెరువులకు వర్షపు నీరు చేరే ఛానల్స్ పునరుద్ధరించడం. రహదారుల నీరు చెరువులోకి సురక్షితంగా చేరే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవటంతో అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి.

తూర్పు గోదావరి జిల్లాలో గోపాలపురం మండలం భీమోలులో పెద్ద చెరువు

ఆధునికతకు ఆమడ దూరంలో

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ చెరువుల రక్షణకు అధికార యంత్రాంగం తీసుకొంటున్న చర్యలు నామమాత్రమేనని క్షేత్రస్థాయి పరిస్థితులు దర్పణం పడుతున్నాయి. చెరువుల రక్షణకు ప్రతి చెరువునూ మ్యాప్ చేసి ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదు చేయాలి. ఆక్రమణలు గుర్తించి తొలగించేందుకు డిజిటల్ రికార్డులు ఉపయోగించే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు లేవు. ఆధునిక పరికరాలు, డ్రోన్ల సాయంతో చెరువుల పర్యవేక్షణ చేపట్టాల్సి ఉంది. నీటి స్థాయి, కాలుష్యం స్థాయి కొలిచే సెన్సర్ల ఏర్పాటు, స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు, ముఖ్యంగా ఈ పనుల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సి ఉంది. పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పనుల నాణ్యత తనిఖీ చేపట్టాలి. చెరువుల చుట్టూ పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్, రసాయన వ్యర్థాలు చెరువులో పడకుండా కట్టడి చేయాల్సి ఉంది. చెరువుల చుట్టూ బయోడైవర్సిటీ జోన్‌లు ఏర్పాటు చేయటంతో సాగు నీటి లభ్యత పెరుగుతుంది. భూగర్భ జలాలు పునరుద్ధరించబడతాయి. పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుంది. గ్రామీణ ప్రజల ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి.

చెరువుల ఆధునీకరణ నివేదిక పూర్తి

జిల్లాలో 31 చెరువులు త్రిబుల్ ఆర్ పథకంలో ఆధునీకరించేందుకు నివేదికను రూపొందించాము. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీరుకు అందజశాము. ఈ ఆధునీకరణకు రూ.21 కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర స్థాయిలో కమిటీ అనుమతి లభిస్తే కేంద్ర స్థాయిలోనూ అనుమతి లభిస్తుంది. అనుమతి ఆపై నిధుల కేటాయింపు ప్రక్రియల అనంతరం చెరువుల ఆధునీకరణ చేపడతాము.

- కె.గోపీనాథ్, జలవనరులు, నీటిపారుదల శాఖ జిల్లా అధికారి.

జిల్లా పేరు	చెరువులు	సాగు విస్తీర్ణం
తూర్పు గోదావరి	826	5,2918 (ఎ)
అంబేద్కర్ కోనసీమ	29	933 (ఎ)
కాకినాడ	535	4,9723 (ఎ)

ధాన్యం కొనుగోలు ఆలస్యంపై రైతుల ఆవేదన

ప్రజాశక్తి -దేవరపల్లి

పండించిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో జాప్యం జరుగుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఆపను ప్రభావంతో ఇప్పటికే భారీ నష్టాలను ఎదుర్కొన్న రైతులు, మిగిలిన ధాన్యాన్ని కోసి ఆర్ఎస్‌కెల ద్వారా అమ్మకానికి సిద్ధం చేసుకున్నా, ఇ క్రాప్ నమోదులో సాంకేతిక సమస్యల కారణంగా కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. అధికారులు ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి కారణం సాఫ్ట్‌వేర్ సమస్యలేనని తెలిపారు. వర్షాలు, తుపానులతో నష్టపోయిన పంట ఇప్పుడు ఎండకు ఎండిపోతూ నాణ్యత కోల్పోతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎఒ కమల్‌రాజ్ మాట్లాడుతూ కొద్దిపాటి టెక్నికల్ అంతరాయం కారణంగా ఈక్రాప్ వ్యవస్థలో సమస్యలు తలెత్తాయి. సమస్యను వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు

అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని మంత్రి కందుల దుర్గేష్, పలువురు ఎంఎల్‌ఎలు తెలిపారు. బుధవారం పలుచోట్ల నిర్వహించిన గృహ ప్రవేశాల కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

నిడదవోలు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు ఇస్తున్న మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - యంత్రాంగం

నిడదవోలు ఇల్లు లేకుండా ఏ పేదవారూ ఉండకూడదన్న సదుద్దేశంతో, ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలన్న ధ్యేయంతో నిడదవోలు నియోజకవర్గంలో 41,000 ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం రోటరీ కళ్యాణ మండపంలో గృహప్రవేశ, భూమి పూజ, గృహ నిర్మాణ మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరు చేస్తే అవి పేద ప్రజల ఇంటి నిర్మాణానికి సరిపోవని గుర్తించి కూటమి ప్రభుత్వం రూ.74 వేలు పెంచి రూ.2.50 లక్షలు ఇంటి నిర్మాణానికి సబ్సిడీ రూపంలో అందిస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో నిడదవోలు నియోజకవర్గంలో 626 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. నిడదవోలు రూరల్ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారుల సర్వే చేస్తున్నారని, త్వరలోనే వారికి కూడా ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు డబ్బులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాధినేత ప్రజలందరికీ సెంట్ స్థలం ఇస్తానని చెప్పిన మాటలను గుర్తుచేస్తూ.. సెంటు స్థలం ఎందుకు సరిపోదని కూటమి ప్రభుత్వం భావించి అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మూడు సెంట్ల స్థలం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భూపతి ఆదినారాయణ, కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ సౌజన్య, కూటమి నాయకులు, గహాలబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం మండలంలోని పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశాల కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శంకుస్థాపనలు గృహప్రవేశాలు చేశారు.

రాజమహేంద్రవరం నగరంలోని 46వ వార్డులో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా పాల్గొన్నారు.

కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పట్టణంలో శ్రీరామ కాలనీలో బుధవారం సామూహిక గహప్రవేశాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సూరపనేని చిన్ని, కౌన్సిలర్ బొండాడ సత్యనారాయణ, హౌసింగ్ డిఇ కెవిఎస్.చక్రవర్తి పాల్గొన్నారు.

గోకవరంలో శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎంఎల్‌ఎ, కలెక్టర్

కడియం ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండలంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనులు, గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచులు ఎం.సత్యవతి, చెక్కపల్లి మురళీ కృష్ణ, ముద్రగడ సత్య స్వరూప, కొండపల్లి పట్టియ్య, మార్గాని సత్యనారాయణ, వెలుగుబంటి నాని, తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపిడిఒ కె.రమేష్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న విద్యార్థినులు

కందుకూరి ఆశయాలను కాపాడాలని ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

కందుకూరి ఆశయాలను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన బుధవారం ఆందోళన చేపట్టారు. కందుకూరి రాజ్య లక్ష్మమ్మ కళాశాల మొత్తం ప్రభుత్వానిదని, క్యాంపస్‌లో ఉన్న హాస్టల్ హితకారిణి సమాజంవారిదనడం సరైంది కాదని విద్యార్థులు బుధవారం నిరసన తెలిపారు. విద్యార్థులు భోజనం చేసే సమయంలో అక్కడ ఉన్న సిబ్బందిని హితకారిని సమాజం కరస్పాండెంట్, ట్రస్ట్ బోర్డు సభ్యులు భయాందోళనకు గురిచేశారు. ఈ హాస్టల్‌ని వారు ఎలా రన్ చేస్తున్నారని, వెంటనే వారికి అప్పజెప్పాలని అక్కడ సిబ్బంది మీద అరిచారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి అడగగా హితకారిణి సమాజం కరస్పాండెంట్ మీరు రౌడీలు, గుండాలు అంటూ దుర్భాషలాడారు. వెంటనే హాస్టల్ విద్యార్థులు హాస్టల్ మెయిన్ గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.జ్యోతి, లహరి, సౌమ్య, కార్తిక్, హేమంత్, చైతన్య, తేజ, మౌళి, జోసెఫ్, సంతోష్, అఖిల్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

వైద్య కళాశాలల ప్రయివేటీకరణపై నిరసన

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడంపై బుధవారం వైసిపి ఆధ్వర్యాన నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కడియం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల విష్ణు చక్రవర్తి ఆధ్వర్యాన బుర్రిలంకలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు.

గోకవరం జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం, తోట శ్రీరామ్‌జీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

నిడదవోలు మాజీ ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గిరజాల బాబు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు పాల్గొన్నారు..

రాజానగరం మాజీ ఎంఎల్‌ఎ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యాన ఆందోళన నిర్వహించారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్, జెడ్‌పిటిసి వాసంశెట్టి పెద్ద, దూలం పెద్ద, గంగిశెట్టి సోమేశ్వరరావు, మండారపు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత ర్యాలీ చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, వల్లభనేని సత్యనారాయణ, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, పటాన్ ఆన్సర్ భాష, సత్యనారాయణ, నాలుగు మండలాలకు సంబంధించి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొవ్వూరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంఎల్‌ఎ, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి. వెంకట్రావు, మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, నాయకులు గంద్రోతు సురేంద్ర కుమార్, జుట్టా ఏడుకొండలు, ఉప్పులూరి సూరిబాబు, పరిమి సోమరాజు, వెంపాటి సురేష్ కుమార్, మట్టా వెంకట్రావు, కవల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోపాలపురంలో తానేటి వనిత ఆధ్వర్యాన ర్యాలీ

కొవ్వూరులో తలారి వెంకట్రావు ఆధ్వర్యాన ర్యాలీ

నిడదవోలులో శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యాన ర్యాలీ

ఎన్నికల్లో బిఎల్‌ఒల పాత్ర కీలకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఎన్నికల ప్రక్రియలో బిల్‌ఒల పాత్ర కీలకమని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో బిఎల్‌ఒలకు బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026కు సంబంధించి 2002 ఓటర్ల జాబితాను ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితతో వెరిఫికేషన్ చేసి ఓటర్ల మ్యాపింగ్ ఏవిధంగా చేయాలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విధివిధానాలను వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతుల ద్వారా బిఎల్‌ఒలకు ఓటర్ల నమోదుకు సంబంధించిన విధి విధానాలు, బూత్ స్థాయి పనితీరులో అవలంభించాల్సిన నిబంధనలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మొదలైన అంశాలపై సమగ్రమైన అవగాహన వస్తుందన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందిస్తా

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలోని గ్రంథాలయానికి నిరుద్యోగులకు విద్యార్థులకు ఉపయోగపడే అత్యంత విలువైన పుస్తకాలను కొనుగోలు చేసి అందజేస్తానని ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు. బుధవారం గ్రంథాలయ అధికారి అన్నంరెడ్డి వెంకటరమణ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలకు ఎంఎల్‌ఎను ఆహ్వానించడగా ఆయన ఈ హామీ ఇచ్చినట్టు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు మంత్రి కందుల దుర్గేష్‌ను ఆహ్వానిస్తూ గ్రంథాలయాధికారి గద్దె శ్రీనివాసరావు ఆహ్వానపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అభివద్ధి కమిటీ సభ్యులు సుంకవల్లి శ్రీధర్, కుందుల ప్రభాకరం, సానెపు వెంకట సుబ్బారావు, దిడ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

కార్పొరేట్ వైద్య సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిపి విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయని తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 110 సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ విధానంలో నిర్మించే ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్య సేవలు పేదలు పొందుతారని, రిజర్వేషన్లు, ఫీజులకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయని తెలిపారు.

మొక్కలు నాటిన ఫారెస్ట్ సిబ్బంది

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం సిటీ

కార్తీక వన సమారాదనలో భాగంగా ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యాన బుధవారం ప్రభుత్వ ఐటిఐలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. కెయుపి.లత, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రాజేష్, ఐటిఐ ప్రిన్సిపల్ సిహెచ్.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

14న గోదావరి హారతికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-కొవ్వూరు

గోష్పాద క్షేత్రంలో గోదావరి హారతికి పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆర్‌డిఒ రాణి సుస్మిత వెల్లడించారు. బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్ట్ సౌజన్యంతో నవంబర్ 14న గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో ఏర్పాట్లపై ఆమె సమీక్షించారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు, ఇరిగేషన్, వైద్య, ఆర్‌అండ్‌బి శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దాససాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి ఆనంద తీర్థాచార్య మాట్లాడారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విద్యార్థులు

ప్రజాశక్తి-కొవ్వూరు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వాడపల్లి బిసి గురుకుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం జ్యోతి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన కెవి.లోకేష్ అండర్ 17 విభాగంలో, జె.రుషి అండర్-14 విభాగంలో ఎంపికైనట్టు ఆమె తెలిపారు.

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గంగంపాలెంలో పట్టాదారు పాస్ పుస్తకాలను ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం పంపిణీ చేశారు. 40 సంవత్సరాలుగా కొండపోడు, సీలింగ్ భూమి వ్యవసాయం చేసుకుంటున్న పేద రైతులకు భూమి హక్కు కల్పించే విధంగా పట్టాదారులు పాస్ పుస్తకాలు దాదాపు 39 ఎకరాలను 56 మందికి పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తాగునీరు సమస్యన ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. ఠాగూర్‌పాలెం, గంగంపాలెంలో తాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఉంగరాల రాము, అడబాల భాస్కరరావు, ఎస్‌విఎస్ అప్పల రాజు, పిల్ల చంటిబాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని ఆల్కట్ గార్డెన్స్ వద్ద యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్స్, మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ తాడి. శ్రీనివాసరావు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత, భోజన వసతి సదుపాయాలు కల్పిస్తామని, ఈ శిక్షణకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీసం పదవ తరగతి ఉత్తీర్ణలై, 19 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. వివరాలకు 0883-2420242, 2428807, 9700765169, 9700765169, 9701359954 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థి

ప్రజాశక్తి - నిడదవోలు

స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థి కాకి అహరోను జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 8, 9 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా గోవిందాపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, 600 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం కైవసం చేసుకున్నాడు. వచ్చే నెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకూ మధ్యప్రదేశ్ ఇండోర్‌లో నిర్వహించే 69వ స్కూల్ గేమ్సుకు ఎంపికయ్యాడు. పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ ఆంతుమేరి, సిస్టర్ పుష్పకుమారి, కోచ్ బాచ్చ కృష్ణ, ఉడిగిన కమలాకర్, తల్లిదండ్రులు కాకి గోపి, మహాలక్ష్మి అభినందించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, పెరవలి

ఉండ్రాజవరం మండలంలోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను బుధవారం అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ ఎం.అమల కుమారి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంపొందేల చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేలివెన్ను, ఉండ్రాజవరంలో పరీక్షా కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఎంఇఒలు సిహెచ్.సక్సేనా రాజు, డి. శారదా జ్యోత్స్న, హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి, పి.రామకృష్ణ, ఎస్.షానూర్, ఎన్‌వి.సీతారామయ్య, సిఆర్‌పి ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

పెరవలి మండలం ఖండవల్లి, ముక్కామల, కాకరపర్రు, కానూరులో పదోవ తరగతి పరీక్షా కేంద్రాలను అసిస్టెంట్ ఎగ్జామినేషన్ కమిషనర్ ఎం.అమలా కుమారి పరిశీలించారు. ఎంఇఒ బొబ్బిలి స్వరూప్, ఎవి.ఉమామహేశ్వరరావు, ఎం.రమేష్‌రాజు, హెచ్‌ఎం శ్రీరామమూర్తి, విఘ్నేశ్వరరావు, పద్మప్రియ పాల్గొన్నారు

క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నల్లజర్ల

జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు సారథ్యంలో బుధవారం క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం అందజేశారు. ముసళ్లగుంట గ్రామంలో సిరంగుల వెంకట సుబ్బారావుకు దగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.పది వేలు, ఒక బియ్యం ప్యాకెట్టు, కూరగాయలు అందజేశారు.

కైవల్య రెడ్డికి మంత్రి దుర్గేష్ అభినందన

ప్రజాశక్తి -నిడదవోలు

పట్టణానికి చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాంకు ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కైవల్య రెడ్డి తన తల్లిదండ్రులతో పాటు బుధవారం మంత్రి దుర్గేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రికి వివరించారు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాక తెలుగు రాష్ట్రాలు, దేశానికి గర్వకారణమని మంత్రి అభినందించారు. భవిష్యత్‌లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందించాలని సూచించారు.



మంత్రి దుర్గేష్‌ను కలిసిన కైవల్య

నేరాలు ఘోరాలు

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి బిందుమాధవ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జగ్గంపేట మండలం రామవరం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో భాగంగా గూడ్స్ వాహనంలో గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్ చెందిన మహమ్మద్ షాహిద్(36) రోహిత్ శర్మ(21)లను అదుపులోకి తీసుకుని గంజాయిని రవాణా చేస్తున్న వాహనాన్ని, 213.28 కేజీల గంజాయిని, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.10,66,400 ఉంటుందన్నారు. గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. అలాగే బంగారం చోరీ కేసులో ముగ్గురు పాత నేరస్తులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. గండేపల్లి మండలం తాళ్ళూరు హనీ ధాబా వద్ద భోజనానికి దిగిన సమయంలో ఆగి ఉన్న బస్సులో సుమారు రూ.60 లక్షల విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ చోరీకి గురి అయింది. ఈ కేసులో విజయనగరంకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలు బి.నరసింహ, పి.తేజ, మహేందర్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీకి గురయిన 624 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌బి డిఎస్‌పి కెవివి.సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్ఐలు రఘునాధరావు, శివ నాగబాబు, సతీష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని ఎల్లమెల్లి గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల వివరాల మేరకు.. కె.నాయకంపల్లి నుంచి ఎల్లమెల్లి వెళ్తున్న వ్యాను ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఎల్లమెల్లి గ్రామానికి చెందిన మామిడిపాక ఈశ్వర్‌కిశోర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని రాజా మహేంద్రవరంలో ఒక ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

ఆరికిరేవుల సమీపంలో బుధవారం ఆటోను బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందారు. రాజమహేంద్రవరం రూరల్ పిడింగొయ్యి ప్రాంతానికి చెందిన దేవరపల్లి వెంకటరావు (50) బైక్‌పై కొవ్వూరు వైపు నుంచి తాళ్లపూడి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో మృతి చెందాడు. బైక్‌పై ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు.

తిల్లకుప్పలో ఆర్‌డిఎస్ కిట్ల తయారీ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

తిల్లకుప్ప గ్రామంలో హాస్పిత బిఆర్‌సి సెంటర్‌లో రాజేష్ ఆధ్వర్యంలో ఆర్‌డిఎస్ కిట్స్ బుధవారం తయారు చేశారు. మండల వ్యవసాయ అధికారి వాణి మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా ఖరీఫ్ ముందు పిఎండిఎస్ కిట్స్ వేయాలన్నారు. అలాగే రబీ 8 ముందు ఆర్‌డిఎస్ కిట్స్ వేయాలని (పెసలు, మినుములు, పిల్లిపెసర, జీలుగా, జనుములు, బొబ్బర్లు, జొన్న రాగులు, సజ్జలు, నువ్వులు, తోటకూర ధాన్యాలు గోంగూర) ఇంకా కొన్ని రకాల విత్తనాలు కలిపి ఐదు సంవత్సరాలు చల్లడం వల్ల ఇప్పటివరకు రసాయనాలు వాడి చౌడు బారిన నేల సారవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎల్ తిరుమలరావు, ఎంటి ఏడుకొండలు ఐసిఆర్‌పిలు రైతులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ఓఎస్‌డిగా కృష్ణమనాయుడు

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు (గ్రామీణాభివృద్ధి శాఖలో) ఓఎస్‌డి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా ఆదాయ పన్ను విభాగానికి చెందిన 2015 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి, అమలాపురం ఆర్థోపెడిక్ కొమ్ముల ధన్వంతరి నాయుడు కుమారుడు కృష్ణమ నాయుడు నియమితులయ్యారు. కేంద్ర నియామక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ అనుమతితో ఈ నియామకం చేపట్టినట్లు సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ ఈ నెల 11న విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈయన డిప్యూటీ సెక్రటరీ హోదాలో పెమ్మసాని ఈ పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వ్యాక్సిన్‌పై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం-4 సచివాలయంలో ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా బుధవారం అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో 5 ఏళ్లలో పిల్లల తల్లిదండ్రులకు పిసివి వాక్సిన్‌పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈనెల 12 నుండి ఫిబ్రవరి 28 వరకు భారత్ అంతటా ప్రచారాన్ని జరుపుకుంటున్నారన్నారు. పిసివి వ్యాక్సిన్ మూడు డోసులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.మమత, ఎఎన్ఎం అర్జమ్మ, ఎంఎల్ హెచ్ పి, ఆశావర్కర్ లు పాల్గొన్నారు.

జనార్దన స్వామి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయానికి బుధవారం యాత్రికులు పోటెత్తారు. చిత్తూరు జిల్లా మదనపల్లి, ప్రకాశం జిల్లా గుంటూరు, విజయవాడ, తణుకు తదితర ప్రదేశాల నుంచి వివిధ బస్సులలో వచ్చిన యాత్రికులకు ఆలయ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. దాతల సహకారంతో యాత్రికులకు అల్పాహారం అందించారు. ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి లబ్ధిదారుని వరకు లబ్ధిని చేకూర్చడంతో పాటు అభివద్ధి కార్యక్రమాల ద్వారా వసతులను మెరుగు పరిచేందుకు అధికారులు సమన్వయంతో కషి చేయాలని స్థానిక ఎంపీ, (దిశ) జిల్లా అభి వద్ధి, సమన్వ య, పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్ హరీష్ మాధుర్ సూచించారు. బుధవారం దిశ కమిటీ మూడవ జిల్లా అభివద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమా వేశం కలెక్టరేట్‌లో దిశ ఛైర్మన్, ఎంపీ జి.హరీష్ మాదుర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ దిశ కమిటీ మెంబర్ చైర్మన్ టి.నిషాంతి, రాజ్య సభ పిల్లి సుభాష్ చంద్ర బోస్, ఎంఎల్‌సి సూర్యనా రాయణరావు, శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, బండారు సత్యానందరావులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. జెసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచే యాలని పనులు వేగంగా జరిగేలా చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అజెండాలోని ప్రధానాంశాలపై సమీక్షిం చారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.మాధవి, జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు, స్థానిక ప్రజాప్రతిని ధులు జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు.

రైతులకు సహకరించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వరి కోత మిషన్ల యజమానులు వాతావరణ పరిస్థితులను బట్టి రైతుల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, రైతుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ కోరారు. అసలే తుపాను ప్రభావంతో నేలవాల్చిన వరిచేలతో నష్టం సంభవించిన రైతుకు మరింత భారం కాకుండా యంత్రాల యజమానులు సహకరించాలని కోరారు. అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తే చట్టపరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పడమర ఖండ్రిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. తహశీల్దార్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ జాయింట్ ఎల్‌పిఎంల విషయమై దరఖాస్తుకు రూ.50 చెల్లించవలసి ఉందన్నారు. దీనికి గడువు డిసెంబర్ నెలాఖరుతో ముగిస్తుందన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ టి సత్యనారాయణ, గ్రామ సర్వేయర్ టి. కుమార్, గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు అందించిన శరత్ చంద్ర ఫౌండేషన్

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శరత్ చంద్ర ఫౌండేషన్ సిఇఒ కొమ్ముల రాణి అన్నారు. పెదపట్నంలంక హైస్కూల్లో బుధవారం హెచ్ఎం పిఎస్.చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సభలో వార్షిక పరీక్షల్లో ఐదు నుంచి పది వరకు చదువుతున్న 13 మంది ప్రతిభావంతులకు శరత్ చంద్ర ఫౌండేషన్ సిఇఒ రూ.24 వేల సాయం అందించారు. పదవ తరగతి పరీక్షల్లో 600 557 మార్కులు సాధించిన ముత్యాల సత్య శ్రీవల్లిని సిఇఒ రాణి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా శరత్ చంద్ర ఫౌండేషన్‌ను ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కెవివి. సత్యనారాయణ రాజు

200 మందికి ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం గ్రామంలో 200 మందికి ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సౌజన్యంతో కిమ్స్ అమలాపురం, మెడ్ యునైటెడ్ ఆసుపత్రుల వారి ఆధ్వర్యంలో ఆత్రేయపురం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మడపంలో బుధవారం జరిగిన క్యాన్సర్ స్క్రీనింగ్, అవగాహనా శిబిరాన్ని చైతన్య సంస్థల అధినేత కిమ్స్, మెడ్ యునైటెడ్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు ప్రారంభించారు. అమలాపురం నుంచి డాక్టర్ దీప్తి ఎండి మెడికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ అమృత ఎండి రేడియేషన్ అంకాలజిస్ట్, డాక్టర్ స్వామి క్లినికల్ ఎఐ రీసెర్చ్ వారి ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. సూమారు రెండు వందల మంది గ్రామస్తులకు గొంతు, ఊపిరితిత్తులు, రొమ్ము, సర్వైకల్, ప్రోస్టేట్ కేన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్ చేశారు. లేటెస్ట్ ఎఐ పరికరాలు ఐస్కాన్ బ్రెస్ట్, గైనిక్ ఐ, డెంటల్ ఓరల్ ఎఐ కెమెరా, పిఎఫ్‌టి మెషిన్ సహాయంతో స్క్రీనింగ్ నిర్వహించారు. గురువారం వైద్య శిబిరం కొనసాగుతుందని గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆత్రేయపురం గ్లోబల్ ఫౌండేషన్ లైసన్‌పర్సన్ గాదిరాజు ప్రసాద్ రాజు తెలిపారు.

19న పాఠశాల పాత భవనాల తొలగింపు వేలం

ప్రజాశక్తి - మామిడికుదురు

మండలంలోని పాఠశాల పాత భవనాల తొలగింపు వేలం ఈ నెల 19న నిర్వహించనున్నారని ఎంపిడిఒ జి.భవాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదురులో జమ్మి చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపాత శిథిల భవనం ఉదయం 10గంటలకు, పాశర్లపూడి లంకలో ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ పాఠశాల పాత భవనం కూలగొట్టుకుని పాత సామాగ్రి ఇటుక కలప వగైరాలు తీసుకుని వెళ్లేందుకు ఎంఇఒ వారిచే బహిరంగ వేలం నిర్వహిస్తారని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా రూ.50,000 సాల్వంన్సీ సర్టిఫికెట్ సమర్పించి ధరావత్తుగా రూ.5,000 చెల్లించాలన్నారు. హెచ్చు పాట దారుడు పాట పూర్తి కాగానే 24 గంటలలోగా పూర్తి సొమ్ము చెల్లించాలని ఎంపిడిఒ పేర్కొన్నారు.

బాధితులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సాయం అందిస్తున్న వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

అమలాపురం మండలం బండారులంక వల్లూరి వారి కాలనీలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఉప్పుగంటి దత్తాత్రేయులు కుటుంబానికి శ్రీ కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బుధవారం రూ.5వేల సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు పిచ్చిక శ్యామ్, గ్రామ దేవాంగ సంఘం అధ్యక్షుడు బళ్ల వెంకటేశ్వరరావు, చింతపట్ల గంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిఎంఎవై గృహాన్ని ప్రారంభించిన ఎంపిడిఒ కృష్ణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రారంభిస్తున్న ఎంపిడిఒ డి.కృష్ణ

ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలలో భాగంగా బుధవారం కూనవరంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకం ద్వారా నిర్మించిన గృహాన్ని ఎంపిడిఒ డి.కృష్ణ బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ పి.వినయ్ వర్మ మాట్లాడుతూ పిఎంఎవై పథకంలో రూ.1లక్షా80 వేలతో ఇల్లు నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు, వాకపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలిక హత్య కేసులో నిందితుని శిక్షించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో ఈ నెల నాలుగున ఐదో తరగతి బాలిక చిర్రా రంజిత ను దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడు పేయ్యల శ్రీనివాసును కఠినంగా శిక్షించాలని పలు విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు పట్టణంలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు అనంతరం రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి మృతి చెందినప్పటికీ అధికారులు ఎవరూ ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పందించిన తీరుపై వారు నిరసన వ్యక్తం చేశారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటికే ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేశారని, పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారని ఆమె వివరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వమిత్వ సభలకు సమాయత్తం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వమిత్వ సర్వే కింద ఉన్న బ్రాహ్మణగూడెం, ఊనగట్ల, కలవలపల్లి, చిక్కాల, చంద్రవరం, మల్లవరం, గౌరిపల్లి, ధారవరం, చాగల్లు, ఎస్.ముప్పవరం పంచాయతీల్లో ఈ నెల18 నుంచి 21 వరకూ స్వమిత్వ గ్రామసభలు ఉంటాయని, అందుకు ముందస్తుగా ఆయా గ్రామాల్లో ఇంటి యజమానులకు 9(2) నోటీసులు, వారి సరిహద్దులు తెలియపరిచే షేప్ ఫైల్ మ్యాప్‌లు అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శేషు, పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని బుధవారం వెలిచేరు సొసైటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభిం చారు. ధాన్యాన్ని లారీలో ఎగుమతి చేయించి మిల్లుకు తరలించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ కెవిహెచ్ఎ.రేణుక, సొసైటీ సిఇఒ టి సోమన్న , టిఎకెవి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆక్వా రైతులు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

అంతర్వేదిలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఆక్వా రైతులు మొక్కలు నాటారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపెడా - నాక్వా ఫీల్డ్ మేనేజర్ పి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సుస్థిర జలకృషి కేంద్రం నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్వాడాతో మొక్కలు పంపిణీ చేసి, ఆక్వా చెరువుల శుభ్రతా డ్రైవ్ నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆక్వా రైతులు పాల్గొన్నారు..

నిత్యాన్నదానానికి విరాళాల అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానానికి దాతలు విరాళాలు అందజేశారు.

ఆత్రేయపురం: వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, మందలపల్లికి చెందిన గారపాటి సూర్యనారాయణ ,అనురాధ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.100,116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్‌రావుకు అందజేశారు. వీరికి ఆలయం మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ర్యాలి గ్రామం లో శ్రీ జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి వార్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన గొల్లపూడి మారుతి పట్టాభి రామారావు శైలజ దంపతులు రూ.50,116, అలాగే మగటపల్లి గ్రామానికి చెందిన నామన లక్ష్మణ్ మౌనిక లక్ష్మి దంపతులు రూ.10,116, హైదరాబాద్ కు చెందిన వెలువలి విక్రమ్ పావని రూ.5,116 ఇఒ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తికి అందజేశారు. దాతలను స్వామివారి దర్శనం అనంతరం శేష వస్త్రంతో సత్కరించారు.**అయినవిల్లి:** అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని బుధవారం అమలాపురానికి చెందిన కోడూరి దుర్గాప్రసాద్, పాపాయమ్మ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని చేశారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.25 వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్‌రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనంఅందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం అద్దంపల్లి, విలాస గంగవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి కోతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కోతల అనంతరం వరి మోడు ఎట్టి పరిస్థితుల్లోనూ అగ్నితో కాల్చరాదని దీనివల్ల భూమిలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెదకాపు , విఎఎ భవాని రైతులు పాల్గొన్నారు.

'నా పోలీస్ - నా పోలీస్ స్టేషన్' ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా, ప్రజల భాగస్వామ్యంతో 'నా పోలీస్ - నా పోలీస్ స్టేషన్' అనే నూతన కార్యక్రమానికి ఎస్‌పి డి.నరసింహ కిషోర్ బుధవారం ప్రారంభించారు. గ్రామ, వార్డ్ అడాప్టెడ్ కానిస్టేబుల్స్, గ్రామ మహిళా పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో వారి సమస్యలను నేరుగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. తొలుత టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్‌పి ఘనంగా సత్కరించారు.

భూలక్ష్మికి ఘన సత్కారం

ప్రజాశక్తి - పి.గన్నవరం



భూలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న సొసైటీ ఛైర్ పర్సన్, సిఇఒలు

పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ అంబటి గంగా భూలక్ష్మి కోటేశ్వరరావులను ముంగండ పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ మట్టపర్తి వెంకటేశ్వరరావు, పర్సన్‌లు నూలు రమేష్, యెల్లమెల్లి లీలావతి, సిఇఒ పి.శేషగిరిరావులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ దంపతులకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ ముంగండ వాసిగా రాష్ట్రస్థాయి ఖ్యాతిని నిలపాలని అభిలాషించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కోనసీమకు తీసుకువచ్చి ముంగండ ఖ్యాతిని పెంచాలన్నారు.

చేతి వృత్తులతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

చేతి వృత్తి ద్వారా మహిళలు ఉపాధి పొందుతూ ఆర్థిక అభివద్ధి సాధించవచ్చునని ఎపి కెవిఐసి డైరెక్టర్ డాక్టర్ ఎస్.గ్రీప్ అన్నారు. మండలంలోని జొన్నాడలో ఫుడ్ ప్రొసెసింగ్ క్లస్టర్ ఛైర్మన్ ఎం.రాజబాబు అధ్యక్షతన బుధవారం గ్రామోద్యోగ్ వికాస్‌యోజనపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ రహమ్ తుల్లా, లీడ్ జిల్లా మేనేజర్ కేశవ వర్మ (యానియన్ బ్యాంకు అఫ్ ఇండియా), జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎపివి.మాధవి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం, అభివృద్ధి కొరకు గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకాన్ని అమలు చేస్తున్నారని, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉమ్మడి సౌకర్యాలు, సాంకేతిక, అధునికీకరణ, శిక్షణ మెదలైన వాటిని అందిస్తుందన్నారు. డి.సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ ఎన్.నాగమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి - కొత్తపేట

నాయకుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు

కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని పార్టీకి మూల స్తంభాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట బండారు బులి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, అలాగే నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలల మూత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో జీరో ఎన్రోల్‌మెంట్ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేసినట్లు ఎంఇఒ సిహెచ్.సక్సేనా రాజు తెలిపారు. పాలంగి, పసలపూడి పాఠశాలలను మూసివేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాలలను ఫౌండేషన్ పాఠశాలలుగా మార్పు చేయడంతో విద్యార్థుల ఎన్రోల్మెంట్ జరగలేదని తద్వారా, జిల్లా విద్యాశాఖ అధికారుల మౌఖిక ఆదేశాల మేరకు పాఠశాలలను తాత్కాలికంగా మూసివేసినట్లు వారు తెలిపారు. ఆదివారం 'ప్రజాశక్తి'లో ప్రాథమిక విద్య నిర్వీర్యం అనే కథనానికి స్పందించి ఆయా పాఠశాలలను పర్యవేక్షించి, వాటి పరిరక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసినట్లు ఎంఇఒ-2 డి.శారదా జ్యోత్స్న తెలిపారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో యూనియన్ బ్యాంక్ అగ్రగామిగా నిలుస్తుందని బ్యాంక్ రీజనల్ హెడ్ నాంపల్లి శ్రీనివాస్ అన్నారు. యర్నగూడెంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభోత్సవంలో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించే దిశగా యూనియన్ బ్యాంక్ శాఖలను విస్తరిస్తోందని, రైతులకు రుణాల మంజూరు, డ్వాక్రా మహిళల స్వయం అభివృద్ధికి తోడ్పాటు వంటి సేవల ఒదిస్తున్నట్లు తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ ఎన్ సురేంద్ర, డిప్యూటీ రీజనల్ హెడ్ డిఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు

ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై వైసిపి శ్రేణుల నిరసన

శాంతియుత నిరసనకు అనుమతి ఇవ్వాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజా వ్యతిరేక విధానాలను శాంతియుత పద్ధతిలో నిరసన తెలిపేందుకు అనుమతి ఇవ్వాలని అంబాజీపేట మండల శాఖ అధ్యక్షులు విత్తనాలు ఇంద్ర శేఖర్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపి రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పించేందుకు అంబాజీపేట నుంచి శాంతియుత ర్యాలీగా పి.గన్నవరం వెళుతున్నారు. ఈ తరుణంలో పోలీసులు అడ్డుకోవడంతో కార్యకర్తలు, నాయకులు వినకపోగా ముందుకు సాగే క్రమంలో సిఐ, ఎస్ఐలు సర్ది చెప్పడంతో కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, పికె.రావు, కొర్లపాటి కోటబాబు, ఎంఎం.శెట్టి, కోట బేబీరాణి, వడలి కృష్ణమూర్తి, వైజె.బాబు, పితాని శెట్టి, అందె మూర్తి, కె.గణేష్, గోగి శ్రీరామమూర్తి, కాండ్రేగుల నాగబాబు, గోసంగి కుమారస్వామి, కోట విజయ రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

కారింకి పద్మ, భర్త : వెంకట్రాజు, సూరాపురం, తూర్పు గోదావరి జిల్లా అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నాకు చెందిన తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, తాడిమళ్ల గ్రామం, సర్వే నెం.1007-1, ఎ.0.4400 విస్తీర్ణం గల మెట్ట భూమి **తేది.27-01-1995 నాటి దస్తావేజు నెం.1649/1995, ది.05-11-2025వ తేదిన జిరాక్స్ తీయుంచుట కొరకు** ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని సూరాపురం ఇంటి నుండి నిడదవోలు సెంటర్‌కు వెళ్ళు మార్గమధ్యలో పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

కారింకి పద్మ, భర్త : వెంకట్రాజు, సూరాపురం, తూర్పు గోదావరి జిల్లా సెల్ : 9581457248

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in general.

1) Velugula Srinu, S/o. Velugula (Late) Raghava, Resident of G.Medapadu Village, Samalkot Mandal approached my client for availing loan on his property for an extent of 142.1 sq.yds of Vacant site in S.No.436/1 situated at G.Medapadu Village and Gram panchayat, Samalkota Mandal covered by his Registered Settlement Deed Dt:24-06-2025 Vide Doc No.4960/2025 in the Office of SRO Samalkot.

2) My client verified the documents and is willing to sanction loan to Velugula Srinu on his property covered by the above deed.

3) If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Velugula Srinu, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.

VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in general.

1) Dadala Bala Nageswarrao, S/o. Dadala Chinna Govindu, Resident of Bandanapudi village, Kajuluru Mandal approached my client for availing loan on his property for an extent of 112.77 sq.yds of site in S.No.8-1 situated at Bandanapudi Village, Kajuluru Mandal, covered by his Registered Settlement Deed Dt:14-08-2025 Vide Doc No.5624/2025 in the office of SRO Tallarevu.

2) My client verified the documents and is willing to sanction loan to Dadala Bala Nageswarrao on his property covered by the above deed.

3) If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Dadala Bala Nageswarrao, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.

VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

CHANGE OF NAME

I, **AMBATI SRINIVAS RAO** (Old Name), S/o. Panduranga Rao, D.No. 8-121, Sunnam Bhathi Veedhi, Dowlaiswaram, Rajahmundry Rural, E.G.Dist., A.P., Pin: 533101, I have changed my name from **AMBATI SRINIVASU** (New Name). Here after my name is known as **AMBATI SRINIVASU** (New Name).

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
E.P. 22/2024 in O.S. 101/2019

Between:
Sathi Gangi Reddy, S/o. Govinda Reddy, age 65 years, Cultivation and Business, D.No. 13-1-121, Anaparthi - Kothuru Village of Anaparthi Mandal, E.G.Dt., **...DHr/ Plaintiff**

AND

Pandiri Srinivasu, S/o. Appa Rao, age 43 years, Business, D.No. 6-137, Komaripalem Village of Biccavolu Mandal, E.G.Dt., **...JDr/ Defendant**

పై నెంబరు E.P. లో జె.డి.ఆర్/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అనపర్తి 12-11-2025 — వి.బాబు భాస్కరరావు, అడ్వకేట్, అనపర్తి

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
E.P. 5/2025 in O.S. 245/2022

Between:
Tetali Veerreddy, S/o. Venkata Reddy, age 44 yrs, R/o. D.No. 7-19/1, Anaparthi Village and Mandal, E.G.Dt., **...DHr/ Plaintiff**

AND

Goluguri Subba Reddy, S/o. Satyanarayana Reddy, age 34 yrs, R/o. D.No. 1-121, Kummari Veedhi, Mahendrawada Village, Anaparthi Mandal, E.G.Dt., **...JDr/ Defendant**

పై నెంబరు E.P. లో జె.డి.ఆర్/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అనపర్తి 12-11-2025 — వి.బాబు భాస్కరరావు, అడ్వకేట్, అనపర్తి

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IANo.779/2024 in IANo.780/2024
IANo.781/2024 in IANo.782/2024
OSNo.1/2022

Between:-
పినిశెట్టి రామకృష్ణ ...పిటిషనరు
మరియు
శిష్టా వెంకట సుబ్రహ్మణ్యం వగైరాలు ...ప్రతివాద్దు

R 3. శిష్టా వెంకట రమణ, భర్త లేటు వెంకట సత్య రంగారావు, హిందూ, గృహిణి, వయస్సు 65సం॥లు, డోర్‌నెం.17-21-26/24, సాయి దుర్గా టవర్సు, ఉండ్రాజవరం రోడ్డు, తణుకు.
R 4. శిష్టా ప్రవంతి D/o. లేటు వెంకట సత్య రంగారావు, వయస్సు 43సం॥లు, హిందూ,-do-do-
R 4. శిష్టా ప్రవల్లిక D/o. లేటు వెంకట సత్య రంగారావు, వయస్సు 38సం॥లు, హిందూ,-do-do-

ఈ నెంబరు దావాలో 3,4,5 రెస్పాండెంట్లకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టు వారు ద్వారాను, పోస్టల్ ద్వారాను పలు పర్యాయములు పంపించగా అమలు జరగనందున సదరు 3,4,5 రెస్పాండెంట్లకు నోటీసులు అమలు నిమిత్తం **ది.20-11-2025** తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10.30ని॥లకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అడపా వెంకట సత్య ప్రసాద్, అడ్వకేట్
అమలాపురం, ది.10-11-2025 — అమలాపురం, సెల్.9666776789

మహారాజశ్రీ కాకినాడ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.803/2025

Between:
ఫెడరల్ బ్యాంక్, కాకినాడ ....వాది
మరియు
తాడోజు శ్రీనివాస రావు ...ప్రతివాది

ప్రకటన

TO,
తాడోజు శ్రీనివాసరావు,
తండ్రి-సత్యనారాయణ, డో.నెం.5-2-37/2, మాదిరెడ్డి వీధి, సూర్యారావుపేట, కాకినాడ, కాకినాడ జిల్లా - 533001.

పై నెంబరు కేసులో పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం వివరిసారిగా **ది.28-11-2025 సం॥ తేదీ** నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో మీరు స్వయంగా గాని మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరు కావలెను. లేని యెడల సదరు తీర్పు మీ వరోక్షముంద తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మర్ల నరసింహారావు,
వాది తరుపున న్యాయవాది, డో.నెం. 1-9-7, శ్రీరామ్ నగర్, కాకినాడ - 533003. సెల్: 9848277373